Dated: 6th Dec 2011
Andra Prabha

# మాన్ ఇండస్ట్రీస్‌కు ₹ 515 కోట్ల ఆర్డర్లు

**ముంబై:** ప్రముఖ పైప్ తయారీ సంస్థ మాన్ ఇండస్ట్రీస్‌కు 515 కోట్ల రూపాయల విలువైన ఎగుమతి ఆర్డర్లు లభించాయి. ఈ విషయాన్ని గ్రూప్ చైర్మన్ ఆర్‌సీ మన్సుఖానీ సోమవారం నాడు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆయిల్ అండ్ గ్యాస్ సెక్టార్‌లో వినియోగించే వెడల్పాటి పైప్‌లను అందించనున్నామని ఆయన వివరించారు. ప్రస్తుతం సంస్థ వద్ద 1500 కోట్ల రూపాయల ఆర్డర్ బుక్ ఉందని, వీటిని వచ్చే సంవత్సరం వ్యవధిలో పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.